# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 25 మే 2025


## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**కడప, మే 25 ప్రభాతవార్త:**
నగరంలోని 32వ డివిజన్ బాలాజీ టెంపుల్ వద్ద కల్వర్ట్ మరియు రోడ్డు నిర్మాణానికి రూ. 20 లక్షల వ్యయంతో భూమి పూజ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి నిర్వహించారు. గత ప్రభుత్వం భూమి పూజ చేయడం వరకు పరిమితమై నిలిపివేసిన పనులను ఇప్పుడు ప్రజల అవసరాలకు అనుగుణంగా, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జఫ్రుల్, హబీబుల్లా మరియు సాయి బాబా కౌన్సిలర్ (టీడీపీ ఎక్స్), డి.ఎస్.వాలీ, అందూరి రాంప్రసాద్, కార్పొరేటర్ సూర్యనారాయణ, బాలకృష్ణ రెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

- దీక్షిత మరణం చాలా బాధాకరం - రూ.5లక్షలు తక్షణ ఆర్థిక సాయం
- ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం మంజూరు

**జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:**
చిన్నారి దీక్షిత మరణం చాలా బాధాకరమని నిందితునిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం కలెక్టర్ స్థానిక ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో ఉన్న చిన్నారి దీక్షిత మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం చిన్నారి తల్లిదండ్రులను ఓదార్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 3 సంవత్సరాల చిన్నారిని ఇలా అత్యాచారం చేసి చంపివేయడం మనసును కలచివేసిందన్నారు. ఇది చాలా బాధాకరమైన సంఘటన. సమాజంలో మార్పు రావాలన్నారు. ఎవరు కూడా ఇలాంటి ఆలచన చేయరాదన్నారు. చట్టప్రకారం ఏం చేయాలో అది చేస్తామన్నారు. దీక్షిత కుటుంబానికి ఉద్యోగం, ఇల్లు మరియు ఇంటి స్థలం మంజూరు చేస్తున్నామన్నారు. తక్షణ సాయం కింద రూ.5 లక్షలు శనివారం సాయంత్రం నాటికి అందజేసి ఎఫ్ఐఆర్ మేరకు మిగతా పరిహారం వెల్లడిస్తామన్నారు. దీక్షిత తల్లిదండ్రులు స్నేహ, ప్రభుదాస్‌లు మరియు బంధువులు కలెక్టర్ శ్రీధర్‌తో తమ బాధను వ్యక్తం చేశారు. కలెక్టర్‌తో పాటు ఐసీడీఎస్ పీడీ, ఆర్డీవో ఆదిమూలం సాయి, డీఎస్పీ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# మహానాడుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం..



మహానాడులో బ్యారికేడింగ్





ముస్తాబవుతున్న మహానాడు వేదిక

**కడప కార్పొరేషన్, మే 25 ప్రభాతవార్త:**
ఈ నెల 27, 28, 29 తేదీలలో కడప జిల్లా సి.కె దిన్నె పరిధిలోని పబ్బాపురం లో జరగనున్న మహానాడు నేపథ్యంలో ఏర్పాట్లు అన్నీ చకచగా జరిగిపోతున్నాయి. మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన వేదిక, ఫుడ్ కోర్ట్ లు వంటివి ఏర్పాటు చేస్తున్నారు. రకరకాల పసందైన వంటకాలు కూడా ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఏమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి (వాసు) నిరంతరం ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలిస్తున్నారు అందుకు తగ్గట్లు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే పలువురు మంత్రులు సభాస్థలిని సందర్శించారు. అలాగే కడప జిల్లాలోని ఎమ్మెల్యేలు ఏర్పాట్లును పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుధ్య పనులు పక్కాగా ఉండేటట్లు జిల్లా అధికారులు చూస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ప్రధానంగా రాష్ట్ర మంత్రులతో పాటు హాజరయ్యే వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు.

ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కడప, అన్నమయ్య, అనంతపురం జిల్లా కలెక్టర్లు తో పాటుగా ఇతర ఉన్నత అధికారులు కూడా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను మానిటరింగ్ చేశారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, డిఐజి కోయ ప్రవీణ్ కడప పర్యటనకు విచ్చేసి సభాస్థలని పరిశీలించారు.

## మహానాడుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు రాష్ట్ర డీ.జీ.పీ దిశానిర్దేశం



మహానాడు ఏఏర్పాలను పరిశీలిస్తున్న Dgp

**కడప ,మే 24, ప్రభాతవార్త బ్యూరో :**
ఈ నెల 27, 28, 29 తేదీలలో జరగనున్న మహానాడు సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర డీ.జీ.పీ హరీష్ కుమార్ గుప్తా పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీ.జీ.పీ హరీష్ కుమార్ గుప్తా పలు అంశాలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మహానాడుకు పలువురు వి.వి.ఐ.పి లు, వి.ఐ.పి లు, పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పార్కింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ను ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లేలా మళ్లించాలని ఆదేశించారు. పకడ్బందీగా రూట్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులకు కేటాయించిన విధులను అప్రమత్తంగా ఉంటూ నిర్వర్తించాలన్నారు. సమావేశంలో అడిషనల్ డి.జి (లా అండ్ ఆర్డర్)ఎన్.మధుసూదన్ రెడ్డి, కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్, అనంతపురము రేంజ్ డి.ఐ.జి డా.షెముషి బాజ్ పేయి, కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ , కర్నూలు జిల్లా ఎస్.పి విక్రాంత్ పాటిల్, అన్నమయ్య జిల్లా ఎస్.పివి. విద్యాసాగర్ నాయుడు, నంద్యాల జిల్లా ఎస్.పిఅధిరాజ్ సింగ్ రా ణా, అనంతపురం జిల్లా ఎస్.పి పి. జగదీశ్, గుంతకల్ రైల్వే ఎస్.పిరాహుల్ మీనా, అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, జిల్లా, ఇతర జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాయకులు, కార్యకర్తలకు గువ్వలచెరువులో భోజనవసతి ఏర్పాట్లు

లక్షమంది పైచిలుకు ప్రజలకు భోజన వసతులు... ఏర్పాట్లు పక్కాగా, పకడ్బందీగా ఉండాలి.... మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రామాపురం, మే 24: ప్రభాతవార్త.**
ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరిగే మహానాడు సందర్భంగా రాయచోటి ప్రాంతం నుంచి వచ్చే టిడిపి నాయకులు, కార్యకర్తలు దాదాపు లక్ష మంది పైచిలుకు ప్రజలకు భోజన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గువ్వలచెరువు ప్రాంతంలో భోజన వసతులకు సంబంధించి ఏర్పాట్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు, కుప్పం, పలమనేరు, చిత్తూరు, తదితర నియోజకవర్గాల నుంచి లక్ష మంది పైచిలుకు టిడిపి కుటుంబ సభ్యులు మహానాడుకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. వీరందరికీ భోజన వసతులు పక్కాగా పకడ్బందీగా ఉండాలని నిర్వాహకులకు మంత్రి సూచించారు. వాహన పార్కింగ్ కు సంబంధించి ప్రత్యేక స్థలం కేటాయించాలన్నారు. మొదటిసారిగా కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు మరింత ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు తెలిపారు.

## మినీ మహానాడులో

## పసుపుమయంగా మారిన గాలివీడు

- మహానాడుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**గాలివీడు, మే 25(ప్రభాతవార్త):**
మినీ మహానాడు సందర్భంగా గాలివీడు పట్టణం పసుపుమయంగా మారింది. శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మినీ మహానాడు గాలివీడులోని శ్రీనాథ్ ఫంక్షన్ హాల్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య క్రీడా, రవాణా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవడంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29వ తేదీలలో కడప పట్టణం చింతకొమ్మదిన్నె మండలం, పబ్బాపురం సమీపంలో అత్యంత ఘనంగా మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ కుటుంబసభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల మంది టీడీపీ కుటుంబసభ్యులు మహానాడు కార్యక్రమానికి హాజరుకావడం జరుగుతుందని రాయచోటి నియోజకవర్గం ప్రతి ఒక్కరూ మహానాడు కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. రాయచోటి మీదుగా మహానాడు కార్యక్రమానికి వెళ్లే ప్రతి ఒక్కరికీ రామాపురం సమీపంలో భోజనవసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ పేదల పక్షపాతి అని పార్టీలో ఉన్న ప్రతి ఒక్క నాయకునికి మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో ఎంతోవెనుకబడి ఉన్న రాయచోటి నియోజకవర్గం ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే ఎనలేని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత వాసులు నీటిసమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటిసమస్య ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో బోరు వేసి మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. త్వరలో రాయచోటి పట్టణానికి వెలిగల్లు నీరు తెప్పించి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండిపల్లి నాగిరెడ్డి శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులు త్వరితగతిన పూర్తి చేయించి ఈ ప్రాంతంలో సాగు తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటీ నెరవేర్చుతూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అవ్వ తాతలకు పెన్షన్ల పెంపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దీంతో అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గ ప్రజలు రోడ్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి సిమెంట్‌రోడ్లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి నోచుకోక ఈ ప్రాంతానికి చెందిన పేషెంట్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని కేవలం ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే ఆసుపత్రి బెడ్ల సంఖ్య పెంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగు తుందన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో సిబ్బంది, వసతుల సమస్యలు పరిష్కరించి ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి పది కాలాల పాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఆయనకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీడీపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మండిపల్లి రాహుల్‌రెడ్డి, నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

: మూడు గ్రామాలలో అలుముకున్న విషాధఛాయలు : జాతర , పుట్టు వెంట్రుకలతో సందడిగా ఉండాల్సిన ఇంట్లో విషాదం

: పరామర్శించిన టీడీపీ నాయకులు రితేష్‌రెడ్డి,







**బద్వేలు, మే 24 , ప్రభాతవార్త:**
కడప గువ్వల చెరువు ఘాట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బద్వేలుకు చెందిన నలుగురు మృతి చెందగా మిగిలిన నలుగురు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. బద్వేలు మండలం చింతపుత్తాయపల్లె గ్రామానికి చెందిన బసినేని శ్రీకాంత్‌రెడ్డి ఉద్యోగరీత్యా బెంగుళూరులో ఉన్నారు. అయితే ఆదివారం చింతపుత్తాయపల్లెలో జాతర ఉన్న నేపథ్యంలో శ్రీకాంత్‌రెడ్డి, భార్య శిరీషతోపాటు కుమార్తె త్రిషికతో కలిసి బి.కోడూరు మండలం గంగిరెడ్డిపల్లెకుచెందిన శ్రీకాంత్‌రెడ్డి వదిన స్వర్ణ మరియు స్వర్ణ వదిన శశిలతోపాటు వీరి బిడ్డలు సాయిహర్షిణి, రిషికేశవరెడ్డిలు ఒకే కారులో బయలుదేరారు. రాయచోటి దాటి గువ్వల చెరువు ఘాట్‌లోని మలుపు వద్ద వేగంగా వెనుక నుంచి లారీ వచ్చి ఒక్కసారి ఢీ కొని అదుపుతప్పి కారుపై లారీ పడింది. కారులో ఉన్న 7మందిలో నలుగురు శ్రీకాంత్‌రెడి (32), శిరీష (30), సాయిహర్షిణి (11), రిషి కేశవరెడ్డి (9) లు మృతిచెందగా స్వర్ణ, శశి రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మృత్యుంజయురాలిగా శ్రీకాంత్‌రెడ్డి, శిరీషల మూడు సంవత్సరాల కుమార్తె బయటపడింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకోగా మృతదేహాలను బయటకు తీసేందుకు రెండు గంటలపాటు శ్రమించారు. కారుపై లారి పడడంతో లోపల ఉన్నవారు నుజ్జునుజ్జు అయిపోయారు. లారీనీ క్రేన్ల సహాయంతో బయటకు తీయగా కారులో నుజ్జయిన మృతదేహాలను ఆసుపత్రికి తరలించగా మిగిలిన ముగ్గురు కొన ఊపిరితో ఉండి ఒకరికి కాలు విరిగిపోగా మరొకరికి పరిస్థితి విషమంగా ఉంది. ఎలాంటి గాయాలు లేకుండా త్రిషిక బయటపడింది.

**మూడు గ్రామాలలో విషాధఛాయలు:**
ఆదివారం చింత పుత్తాయపల్లెలో జాతరతో సందడి చేయాల్సిన గ్రామం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మృతదేహాలతో గ్రామమంతా విషాధఛాయలు అలుముకున్నాయి. శ్రీకాంత్‌రెడ్డి, శిరీషలు బద్వేలు మండలం చింతపుత్తాయపల్లెకు చెందిన వారు కాగా బి.కోడూరు మండలం గంగిరెడ్డిపల్లె కు చెందిన సాయిహర్షిణి, రిషికేశరెడ్డిలు అలాగే మృతి చెందిన శ్రీకాంత్‌రెడ్డి భార్య శిరీష స్వగ్రామం పుట్టాయపల్లె కావడం, క్షతగాత్రులుగా స్వర్ణ, శశిల స్వగ్రామం మేకవారిపల్లె కావడంతో ఈ గ్రామాలన్ని వీరి మృతదేహాలతో కన్నీటి పర్యంతమవుతున్నాయి. శ్రీకాంత్‌రెడ్డి స్వగ్రామమైన చింతపుత్తాయపల్లెలో జాతర జరిపిన వెంటనేవ వారి కుమార్తె త్రిషిక పుట్టు వెంట్రుకలు వేడుకలు పెట్టుకున్న నేపథ్యంలో రెండు ఒకేసారి జరుపుకోవాలని బంధువులతో బెంగుళూరు నుంచి బయలుదేరారు. మృత్యువు గువ్వల చెరువు ఘాట్ వద్ద ఉందని తెలియని వారు ఆనందంలో ఉన్న ఆ కుటుంబం నేడు విషాదాచాయలతో కన్నీటి పర్యంతం అవుతోంది. ఈ నాలుగు గ్రామాలలో ఎక్కడ చూసినా విషాధం విలయ తాండవం ఆడుతోంది. వారి బాధ ఎవరు తీర్చలేని పరిస్థితిలో ఉంది. ఎంత ఓదార్చిన తీరని దుస్థితి. బిడ్డలను పోగొట్టుకున్న తల్లి రోధన ఒక పక్క, మరోపక్క తల్లిదండ్రులను పోగొట్టుకున్న చిన్నారిని చూసి విలపిస్తున్న బందువులు మరోపక్క, ఈ ఘోర రోడ్డు ప్రమాదం మూడు గ్రామాలలో విషాదచాయలు అలుముకున్నాయి.

# ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సుండుపల్లి, మే 24, ప్రభాతవార్త:**



సుండుపల్లి, వీరబల్లి మండలాల సరిహద్దు లోని రాయచోటిరాజంపేట వెళ్ళే రోడ్డుపై మర్రిచెట్టు వద్ద వెలసిన ఆంజనేయస్వామి గుడిలో జనసేన నాయకులు రామ శ్రీనివాస్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారికి పూజలు చేశారు. తిరునాళ్ల సందర్భంగా "సర్పంచ్ రామ జయచంద్రఖి ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ నిర్వహణలో భక్తులకు గ్రామ ప్రజలకు వడ్డించారు. శివకుమార్ రమేష్ నాగేష్ యూత్ తరపున లస్సీ మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు, గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు.అలానే స్వామి వారి తిరుణాల పురస్కరించుకుని రాత్రికి విద్యుత్ దీపాలంకరణలతో చాందిని బండ్లు చెక్కభజనలు కోలాటాలు డిజెలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు కూటమినేతలు పాల్గొన్నారు.

# బంగారు దుకాణంలో చోరీ కేసులో దొంగల అరెస్ట్

**ఖాజీపేట, మే 24, ప్రభాతవార్త:**

ఖాజీపేట మండలంలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్, ఖాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.మోహన్‌లు తెలిపారు. వివరాల్లోకి వెళితే..గత నెల 12వ తేదిన ఖాజీపేట పట్టణంలో బస్టాండ్ సమీపంలో బిఎస్ జ్యువలరీ షాప్ నందు కొందరు వ్యక్తులు ముసుగులు ధరించి తాళాలు పగలగొట్టి దుకాణంలోకి ప్రవేశించి సీసీ కెమెరాలను ధ్వంసం చేసి దొంగతనానికి పాల్పడ్డారు. పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంగా జరిగిన ఈ దొంగతనంతో పోలీస్ శాఖ అప్రమత్తమై ఈ కేసును ఒక సవాలుగా స్వీకరించి అనేక విధాలుగా విచారించి నిందితులను గుర్తించారు. శనివారం రాబడిన సమాచారం మేరకు కొందరు నిందితులు ఉదయం కడప వద్ద ఉన్న ఇర్కాన్ సర్కిల్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు గుర్తించి తమ సిబ్బందితో వెళ్లి ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. అరెస్ట్ కాబడిన వ్యక్తులను విచారించగా తాము మొత్తం 6మందిమి ఉన్నామనీ మేమందరం వీఎస్ జ్యువలరీ షాప్‌తో పాటు ఖాజీపేట మండలంలోని సన్నపల్లి గ్రామంలో దొంగతనం చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. వీరికి ఈ దొంగతనాలతో పాటు చెన్నూరులో మరియు కమలాపురంలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి బంగారు మరియు వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటల్లో ఆరుగురు చోరులు పాల్గొనగా ముగ్గురిని అరెస్ట్ చేశామని ఇంకో ముగ్గురిని అరెస్ట్ చేయాల్సి ఉందని సీఐ మోహన్ తెలిపారు. ఈ ఆరుగురు ముద్దాయిలు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారని చెడు



వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలని మొదట కర్ణాటక ప్రాంతంలో బొలేరో సిటి పికప్ వాహణం ద్వారా పందుల దొంగతనాలు చేస్తూ తర్వాత ఆంధ్రాలోకి ప్రవేశించి రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.. అరెస్ట్ కాబడిన వారిలో కర్ణాటక రాష్ట్రం ఎలహంక ప్రాంతానికి చెందిన ఎర్రగుట్ల బసవరాజు, దేవదుర్గ ప్రాంతానికి చెందిన సంజీవ, గజేంద్ర ఘడ్ గ్రామానికి చెందిన ఎల్లప్పలు ఉన్నారనీ మిగతా ముద్దాయిలు రాయచూరు జిల్లాకు చెందిన మారుతీ, బాగల్కోట్ ప్రాంతానికి చెందిన బసవమూడేకర్‌లను పట్టుకోవాల్సి ఉందని సీఐ మోహన్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తులో దాదాపు 11గ్రాముల బంగారం మరియు దాదాపు కేజిన్నర వెండి ఆభరణాలు ఉన్నాయని తెలిపారు. కేసును పరిష్కరించిన సీఐ మోహన్ ని, సీఐకు సహకరించిన ఏఎస్ఐ భూపాల్ రెడ్డి, సిబ్బంది ఎం.సుధాకర్, తిరుమలయ్య, శివ గణేష్, అమరేశ్వర్ రెడ్డి, నవీన్‌కుమార్ మరియు హోంగార్డు బాబులను మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ అభినందించారు.

# కథారచనలో సృజనాత్మకతను పెంచే కథావసంతం

**ప్రొద్దుటూరు అర్బన్, మే 24, ప్రభాత వార్త :**



పిల్లల కథారచనలో సృజనాత్మకతను పెంచే కార్యక్రమమే కథావసంతమని కథా రచయిత డాక్టర్ శ్రీనివాస మూర్తి అన్నారు. పిల్లల కోసం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కథా వసంతం 2కె25 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట టాట్ యాక్టివిటీని చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి సెషన్ కథల్లో మానవ సంబంధాలు గురించి డాక్టర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ కథల్లో సాహసకథలు, జంతువుల నీతి కథలు, విద్యా బోధన కథలుగా విభజించి ఉంటాయని, కథల ద్వారా ఊహాశక్తి పెరుగుతుందని, ఇది విద్యార్థులకు కీలకమైనదని వివరించారు. సైన్స్ ఆవిష్కరణలన్నీ ఊహచేసిన తర్వాత నిరూపించబడినవే. ఏ ఒక్క మనిషి ఒక్కరిగా బతకలేరు. మనకితోడుగా కుటుంబం, సమాజం తోడుగా ఉంటుందని.ట, మన చుట్టూ ఉన్న వారితో, ప్రకృతిలో ఉన్న జంతువులతోనూ, ప్రాణకోటితో ఏర్పడినవే మానవ సంబంధాలని, కథల్లో మానవ సంబంధాలు కీలకమైనవని అన్నారు. కథల్లో వ్యక్తులు, సంభాషణలు కీలకమని అన్నారు. కథల్లో పర్యావరణ స్పృహపై ప్రముఖ కథా రచయితలు దాదాహయత్ మాట్లాడుతూ పర్యావరణం అంశాలను కథల్లో జోడించడం ద్వారా ప్రజలందరికీ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చునన్నారు. పర్యావరణంపై కథలు ఈమధ్య కాలంలో తక్కువగా వస్తున్నాయని, దీనిపై మరింత కృషి జరగాలని అన్నారు. ప్రముఖ కథా రచయిత కావూరి మారుతి విద్యార్థుల్లో దాగి వున్న కథా నైపుణ్యాలను బయటితీసే విధంగా కార్యక్రమాన్ని నడిపారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను పెంచేందుకు కథా వసంతం ఉపయోగపడుతుందని, కథా వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు రాసే కథలతో పుస్తకాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. కార్యక్రమంలో జెవివి నాయకులు సునీత, జిల్లా ఉపాధ్యక్షుడు మురళీగుప్త, జిల్లా నాయకులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, రాజేష్, శిరీష, వేంపల్లి రాజశేఖర్, మీనా తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ డీఎస్సీ కరపత్రాలు ఆవిష్కరణ

**బద్వేలు అర్బన్ ,మే 24, ప్రభాత వార్త**



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 28 వ తేదీన జరిగే మోడల్ డీఎస్సీ పరీక్షను నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ తెలిపారు. డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం డీఎస్సీ మోడల్ పరీక్ష సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముందుగా మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘం వారికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. డివైఎఫ్ఐ ఈ ఉద్యోగులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం మంచి విషయం అన్నారు. అభ్యర్థులకు రేపు ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ పరీక్షకు నమూనా డీఎస్సీ పరీక్ష చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కాబట్టి జిల్లాలో ఉన్నటువంటి డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నటువంటి నిరుద్యోగులు ఎక్కువ సంఖ్యలో డీఎస్సీ నమూనా పరీక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మోడల్ పరీక్ష ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు మేధావులతో నిపుణులతో తయారు చేయిస్తున్నటువంటి ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు. వివరాలకు 90 59 41 22 27, 77 9950 6227 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, సిఐటియు జిల్లా కార్యదర్శి కాలువ నాగేంద్రబాబు. ,బద్వేల్ రూరల్ కార్యదర్శి ముడుమాల ఓబుల్ రెడ్డి, పట్టణ నాయకులు సోమేశుల నరసింహ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులారా కదలి రండి

**వేంపల్లి:మే 24:(ప్రభాత వార్త)**



ఈ నెల 27.28.29.తేది లలో కడప జిల్లాలో జరుగుతున్న మహానాడు కు బ్రాహ్మణులు అధిక సంఖ్య లో హాజరై మహానాడు విజయం లో పాలు పంచుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు రఘునాథరావు ప్రసాదరావు ఒక ప్రకటనలో కోరారు. 43సంవత్సరాలన తెలుగుదేశం ప్రస్థానం లో మొదటిసారిగా కడపలో ఈ కార్యక్రమం నిర్వహించడం కడప జిల్లా ప్రజల అదృష్టం అని కడపలో జరిగే కార్యక్రమం కు అధిక సంఖ్యలో హాజరు అయివిజయవంతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు దేశం లో ఎక్కడ లేని విధంగా బ్రాహ్మణులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బ్రాహ్మణ అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ ది అని అన్నారు. రానున్న కాలంలో బ్రాహ్మణ సంక్షేమం కోసం మన పిల్లల ఉపాధి ఉద్యోగాలు కోసం సమస్యల పరిష్కారం కోసం కలసి కట్టుగా నిలబడ వలసిన బాధ్యత మన అందరి పై ఉందని నేటి మహానాడు విజయంతో అది స్ఫూర్తిగా నిలవాలని కోరారు.

# డ్రైనేజీలపై అక్రమ కట్టడాలు తగదు



**బద్వేల్ అర్బన్, మే 24, ప్రభాతవార్త**

పట్టణ సుందరీకరణ లో భాగంగా అన్నీ ప్రధాన రహదారులలో డ్రైనేజీలపై ఉన్న రోడ్డులను తక్షణమే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి సతీష్ లో పేర్కొన్నారు. శనివారం నెల్లూరు రోడ్డులోని డ్రైనేజీలపై నిర్మించిన పలు కట్టడాలను పరిశీలించడంతోపాటు బ అక్రమంగా వెలసిన షాపు బోర్డులను ఆయన సిబ్బందితో కలిసి తొలగించారు. రోడ్డుపైకి వచ్చేలా డ్రైనేజీలపై వ్యాపార ప్రకటనలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయడం తగదన్నారు .వీటిని తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అక్రమ కట్టడాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఇప్పటికైనా సంబంధిత షాపుల యజమానులు తమ వ్యాపార ప్రకటనలతో కూడిన బోర్డులను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయా షాప్ ల యజమానులు మాట్లాడుతూ తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇలా తొలగించడం సబబు కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితోపాటు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి.

**తంబళ్లపల్లె మే 24 ప్రభాతవార్త ః**

ఓ గుర్తు చేయని వాహనం ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని పరసతోపు పంచాయతీ పరిధిలో వెలుగు చూసింది. మండలంలోని పరసతోపు పంచాయతీ ఏటిగడ్డ పల్లెకు చెందిన లక్ష్మీనారాయణ(65) దినసరి కూలి తో జీవనం. శనివారం రాత్రి 8:30గంటల ప్రాంతంలో ఇంటి నుండి భోజనం చేసి మామిడి కాయల తోపులో కాపలా నిమిత్తం ఇంటి నుండి బయలుదేరాడు. తంబళ్లపల్లె మొలకలచెరువు ప్రధాన రహదారిలో లక్ష్మీనారాయణ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొని మృత్యువాత పడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందాడని స్థానికులు చెప్తున్నారు. లక్ష్మీనారాయణకు ఇరువురు భార్యలు భర్త మృతితో తమను పోషించే నాథుడు కరువయ్యాడని బోరున విలపించారు. తంబళ్లపల్లె పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారు.

# ఉరి శిక్ష వేయాలి

**ప్రొద్దుటూరు అర్బన్, మే 24, ప్రభాతవార్త :**




అత్యాచారం చేసిన వ్యక్తికి ఉరి శిక్ష వేసి శిక్షించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక జిన్నా రోడ్డు లోని ఎంపిజే ప్రొద్దుటూరు శాఖ కార్యాలయంలో మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం కంబాలదిన్నే గ్రామంలో పెళ్లికి పోయిన దంపతుల నాలుగు సంవత్సరాలు చిన్నారిపై ఆశ సూపించి అత్యాచారం చేసి చంపిన ఘటనలో వెంటనే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఆ మానవ మృగం ప్రజల సమక్షంలో నడిరోడ్డుపై ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష, కార్యదర్శి రఫీ ఎంపీజే నాయకులు ఎస్పీ ముక్తియర్, ఇస్మాయిల్, నజీర్, అస్లం తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ప్రొద్దుటూరు క్రైం, మే 24, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు టౌన్ విజయ్‌కుమార్ హాల్ సర్కిల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి శనివారం మధ్యాహ్నం స్పృహ కోల్పోయి అక్కడికక్కడే మృతి చెందాడు. చుట్టుపక్కల షాపుల వారు ఇచ్చిన సమాచారం మేరకు పై ఫోటోలోని వ్యక్తి గత కొద్ది రోజులుగా బిక్షాటన చేస్తూ ఉండేవాడని అతనికి ఇది వరకే ఆరోగ్య సమస్య ఉన్నట్లు తెలిపారు. గుర్తించిన వారు త్రీ టౌన్ సీఐని సంప్రదించాలని పోలీసులు తెలిపారు. మరిన్ని వివరాలకు 9121100589, 9121100592, 9121100593 సంప్రదించాలన్నారు.

# మహానాడు ను విజయవంతం చేయండి

**కమలాపురం మే 24 ప్రభాతవార్త**



నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, మరియు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 27 28 29 తేదీన జరిగే మహానాడును విజయవంతం చేయవలసిందిగా జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్ భాషా కోరారు. మహానాడు ను కమలాపురం నియోజకవర్గంలోనే జరగడానికి ముఖ్య కారణం పుత్తా నరసింహారెడ్డినని గత నాలుగు దపాలుగా జరిగిన ప్రతి బహిరంగ సభకమలాపురం నియోజకవర్గంలోని విజయవంతంగా జరిగిందని ఆ నమ్మకంతోనే ఈసారి కూడా పుత్తా నరసింహారెడ్డి కుటుంబానికి ఆ బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్బాషా తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్చెసి చైర్మన్ జంపాల నరసింహారెడ్డి పరంధామ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గుజ్జుల నారాయణ,పెద్ద మాబు రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మృతదేహాన్ని సందర్శించిన భూపేష్‌రెడ్డి

**జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:**



మైలవరం మండలం ఎ.కంబాలదిన్నె గ్రామం వద్ద దారుణ ఘటనకు గురై చనిపోయిన చిన్నారి మృతదేహాన్ని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారి తల్లిదండ్రులను ఓదార్చారు. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ల చిన్నారిపై జరిగిన దారుణ ఘటన క్షమించరానిదని బాధితులకు న్యాయం జరిగేలలా నిందితుడికి ఉరి శిక్ష పడేలా చేస్తామన్నారు. ప్రభుత్వం తరుపున ఆ కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఈ ఘటన నాకు మనోవేదనకు గురి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గం పరిశీలకుడు మద్దూరి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యాచారం హత్య ఘటనపై ఎస్పీ సీరియస్

**జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ సందర్శించి శుక్రవారం నాలుగేళ్ల బాలికను అత్యాచారం హత్య చేసిన సందర్శించారు. నిందితుడిని అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటానని తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. అనంతరం తలమంచిపట్నం పోలీసు స్టేషన్ పరిధిలోని కంబాల దిన్నె గ్రామంలో ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. కేసు పురోగతిపై దర్యాప్తు అధికారి, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎస్పీ వెంట డీఎస్పీ వెంకటేశ్వరరావు, రూరల్ సీఐ గోపాల్‌రెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప సిబ్బంది ఉన్నారు.

# మన పూర్వీకులు ఇచ్చిన ఆస్తి యోగ

**వీరబల్లి, మే 24,ప్రభాత వార్త:**



మన పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి యోగ అని యోగాను ప్రతిరోజు చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడదని మండల అభివృద్ధి అధికారి నూర్జహాన్ తెలిపారు శనివారం ఆమె మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళలకు ఏర్పాటుచేసిన యోగ శిక్షణా కార్యక్రమంలో మహిళలకు, సచివాలయ సిబ్బందికి, అంగన్వాడీ సిబ్బందికి మరియు ఆశా వర్కర్లకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ యోగా వలన ఎన్నో జబ్బులు నయమవుతాయని తెలిపారు అలాగే భవిష్యత్తులో ఎలాంటి జబ్బులు రావు అని తెలిపారు. యోగా వలన ప్రతి ఒక్కరికి ఆత్మస్థైర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి రోజు యోగా చేయాలని తెలిపారు ఈ ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మనీషా, ఇన్చార్జి ఎంపీడీవో రామచంద్రారెడ్డి, మరియు వెలుగు సిబ్బంది, మరియు ఏపీవో చైతన్య, ఉపాధి సిబ్బంది మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా జిఎస్ మూర్తి

**రాజంపేట అర్బన్, మే24 ప్రభాతవా ర్త**



నందలూరు మండలానికి చెందిన కడప సీనియర్ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.ఎస్. మూర్తి టీటీడీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబెర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. జి.ఎస్. మూర్తి టీటీడీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబెర్ గా ఎందుకిలా సందర్భంగా రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య శనివారం కలిసి అభినందించారు. దుశ్శాలువాతో సన్మానించారు. సీనియర్ నాయకులుగా ఎందరికో పేదలకు లీగల్ సేవలందించిన మూర్తి ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. ఇంకా పలువురు తెలుగుదేశం నాయకులు జిఎస్ మూర్తిని కలిసి అభినందించారు.

# బదిలీపై వెళ్తున్న ఎల్ఐసీ మేనేజర్‌కు సన్మానం

**జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు శాఖ ఎల్ఐసీ మేనేజర్‌గా విధులు నిర్వహించి కడప మెయిన్ బ్రాంచ్‌కు బదిలీపై వెళ్తున్న ఎల్ఐసీ మేనేజర్ తలారి వెంకట సుబ్బయ్యను మాజీ బీజేపీ ఎస్సీ రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో శాలువా పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గత 2 సంవత్సరాలుగా జమ్మలమడుగు శాఖలో మేనేజరుగా విధులు నిర్వహించి ఎంతో మంది నిరుపేద విద్యార్థుల చదువులకు ఆయన చేసిన ఆర్థిక సాయం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన కడపకు బదిలీపై వెళ్లడం తమకు బాధ కలిగించే విషయమన్నారు. ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, గుళ్లకుంట ఓబయ్య, మేకల ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

# మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

**జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:**



సమాజం తలదించుకునేలా చేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని జనసేన కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్నారిని చిదిమేసిన సంఘటన చాలా దారుణమన్నారు. ఈ సంఘటన విన్న వవెంటనే నా హృదయం తరుకుకపోయిందన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్నారి తల్లిదండ్రులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని తెలిపారు.

# సభాస్థలిని పరిశీలించిన భూపేష్‌రెడ్డి



**జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:**

ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడు సభా స్థలం మరియు పార్కింగ్ పనులను జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సఉుబ్బరామిరెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు శివనాథ్‌రెడ్డిలు శనివారం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అత్యాచారానికి బాధ్యుడైన వ్యక్తిని ఉరి తీయాలి

**ప్రొద్దుటూరు అర్బన్, మే 24 ప్రభాత వార్త :**



స్థానిక పట్టణంలోని గాంధీ రోడ్ లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పిఎస్వైఎఫ్( ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య), ఎన్ డి ఎస్ ఎఫ్( నేషనల్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి మహాత్మా గాంధీ విగ్రహానికి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఓబులేసు కత్తి, రమేష్, బయన్నలు మాట్లాడుతూ నిన్నటి శుక్రవారం కడప జిల్లామైలవరం మండలం లోని కంబాలదిన్నె గ్రామంలో పెళ్లి నిమిత్తం ప్రొద్దుటూరు చెందిన ఒక దళిత కుటుంబం వెళితే ఆ కుటుంబానికి సంబంధించిన నాలుగేళ్ల చిన్నారిని మోరగుడికి చెందిన రహమతుల్లా అనే వ్యక్తి అతి దారుణంగా కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఖండిస్తున్నామని ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన రహమతుల్లాను వెంటనే భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారము ఉరితీయాలని, చిన్నపిల్లలను అని చూడకుండా చిదిమేసే ఇలాంటి కామాంధులను సమాజంలో తిరగనియ్యరాదని ఇలాంటి వారిపై ఫోక్సో కాకుండా ఇంకా ప్రత్యేకమైన చట్టాలను ఉపయోగించా లన్నారు. ప్రభుత్వం చొరవ చూపి ప్రత్యేకమైన మహిళా చట్టాలతో విద్యార్థులను చిన్నపిల్లలను అందులో ముసలి మహిళలను యువతులను కాపాడాలని ఇలాంటి సంఘటనలు కడప జిల్లాలో మరోసారి పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు పవన్, చందు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత ప్రజా సంఘ నాయకుల ఆధ్వర్యంలో నిరసన

**ప్రొద్దుటూరు అర్బన్, మే 24 ప్రభాతవార్త :**

స్థానిక పాత బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం నందు నాలుగేళ్ల బాలిక అత్యాచారం హత్య మరియు చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని దళిత ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో నిరస తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఇమ్మానియేల్, జస్టది భాస్కర్లు మాట్లాడుతూ అభం శుభం ఎరగని నాలుగేళ్ల చిన్నారిని చిదిమేసి సంఘటన యావత్ మానవాళిని విశ్వయానికి గురిచేసిందని, అత్యాచారానికి వడగట్టి చంపిన ఆ వ్యక్తిని బహిరంగంగా ఉరి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టకపోతే ఇలాంటి ఘటనలో పునరావృతం అవుతానే ఉంటాయన్నారు.

# నిత్యావసర వస్తువులను అందించాలి

**పోరుమామిళ్ల రూరల్, మే 24ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం ఎండియు వ్యవస్థను రద్దుచేసి డీలర్ వ్యవస్థను పున రుద్ధరణచేశారని జూన్1 వ తేదీనుడి ప్రజలకు అందుబాటులో ఉండి సక్రమంగా నిత్యావసర వస్తువులను అందించాలని కాశినాయన మండల తహశీల్దార్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. శనివారం కాశినాయన మండల తహశీల్దార్ కార్యాలయం లో డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ప్రజలకు మంచి సేవలు అందించేందుకు డీలర్ వ్యవస్థను మళ్ళీ తెచ్చా రని, ఎలాంటి అవకత వకలు చేయకుండా ప్రతి ఒక్కరికి పంపిణీ చేసి మంచి పేరు తెచ్చుకో వాల న్నారు. ఉదయం 8గంటలనుండి మధ్యాహ్నం12 గంటలు, సాయం త్రం 4 గంటల నుండి 8 గంటల వర కు పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పంపిణీ చేయాలని కోరారు. ఈకార్యక్రమం లో ఆర్.ఐ అమర్నాథరెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

# మండల పూజా మహోత్సవం

**పోరుమామిళ్ల రూరల్, మే 24 ప్రభాతవార్త:**

శ్రీ అవధూత కాశి నాయన మండలము రెడ్డి కొట్టాల గ్రామము నందు శ్రీ సీతారాముల స్వామి వారి మండల పూజా మహోత్సవం శనివారం చాలా వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమములో, స్వాములవారి ఊరేగింపు కార్యక్రమములో బద్వేల్ వైయస్సార్ సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పెద్దలు, గుర్రప్ప స్వామి దేవాలయం చైర్మన్ పి. సాయి ప్రసాద్ రెడ్డి, రెడ్డి కొట్టాల సర్పంచ్ కుమారులు ఎం. తిరుపతయ్య, మాజీ సర్పంచ్ కాసుల ప్రసాద్, ఈ కార్యక్రమ నిర్వాహకులు తుమ్మలూరి అఖిల్ , వారి బృందం, వైయస్సార్ సిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వైశాఖ మాసం పూజా కార్యక్రమాలు

**బద్వేలు, మే 24, ప్రభాత వార్త**



నియోజవర్గం గోపవరం మండలం వల్లెరవారిపల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం లో వైశాఖ మాసం, చివరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, వచ్చిన భక్తులకు స్వామివారి తాంబూల అందించడం జరిగినది.తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం దగ్గర నుండి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ( పెంచలకోన క్షేత్రం) ఆలయం వరకు మహాపాద యాత్ర జూన్ 15 నుండి 20 లోపు ఉంటుందని,స్వామివారి 11,9 రోజులు దీక్ష తీసుకోవాలనుకున్న భక్తులు ఆలయం వద్దకు వచ్చి స్వీకరించవలసినదిగా, అలాగే దీక్షలను మహా పాదయాత్రలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా ఆలయం లో ఆలయ నిర్వహణకు తెలియజేయవలన న్నారు అని, మహా పాదయాత్ర కు సలహాలను,సూచనలు ఇవ్వదలచిన వారు ఎవరైనా ఉంటే 8897736871, 9177927500, నెంబర్లను సంప్రదించవలసినదిగా ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

# మానసిక రుగ్మతలపై అవగాహన

**దువ్వూరు, మే 24, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మానసిక ఆరోగ్య ని పుణులు ఎన్.కవితా ప్రసన్న మానసిక రు గ్మతలపై ఆశా కార్యకర్తలకు అవగాహణ కల్పించారు. స్కిజో ఫ్రినియా అనేది తీవ్రమైన మానసిక రుగ్మత అని, అతి మెదడు అంతరాయం కలిగిస్తూ జ్ఞాపక శక్తి జోక్యం చేసుకుంటుందని దాని వల్ల రోజువారి జీవితం కష్టంగా మారుతుందని ఇది ప్రాణాంతకం కాదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణీ, సూపర్‌వైజర్స్ రాజగోపాల్, సువర్ణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ సరుకులు పంపిణీ చేయాలి

**దువ్వూరు, మే 24, ప్రభాతవార్త:**

జూన్ 1వ తేది నుండి చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేసే నిత్యావసర సరకుల విధానాన్ని మార్చారని అందువల్ల డీలర్లు సక్రమంగా పంపిణీ చేయాలని మండల తహసీల్దార్ అక్బర్ బాషా అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో చౌక దుకాణపు డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రేషన్ బియ్యాన్ని ఇంటింటి వద్దకు వెళ్లి వాహణాల ద్వారా పంపిణీ చేసే వారని ఆ విధానాన్ని రద్దు చేశారన్నారు. జూన్ 1వ తేదిన చౌక దుకాణపు డీలర్లు తాము కేటాయించిన షాప్ వద్దనే వినియోగదారులకు బియ్యం, చక్కెర తదితర వస్తువులను పంపిణీ చేయాలన్నారు. సక్రమంగా పంపిణీ చేయాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పత్యేక అలంకరణలో మారెమ్మ తల్లి కాళికాదేవి

**సుండుపల్లె, మే 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోనిమాచి రెడ్డి గారిపల్లెలో వెలసిన గ్రామదేవతలైన మారెమ్మ తల్లి, కాళిక దేవిల తిరుణాల మహోత్సవంలో భాగంగా శనివారం అభిషేకం హోమం కార్యక్రమాలను నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. మండలంలోని మాచి రెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ మిట్టబిడికి సమీపంలో కుడికాలువ గట్టుపై వెలసిన అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది ఎంత వైభవంగా తిరుణాల మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

మదనపల్లి మే 24 ప్రభాతవార్త

రాష్ట్రంలో మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు రేషన్ కార్డులు మంజూరు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, మదనపల్లి చలపతి రావు కాలనీలో ఉన్న పారిశుద్ధ్య పర్మినెంట్ కార్మికుల కోటర్స్ శిథిలావస్థకుచేరుకున్నాయని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోరేపల్లి రామచంద్రయ్య కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం మస్తాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆహ్వానితులుగా హాజరైన రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఔట్ సోర్సింగ్ 3 లక్షల మంది ఉద్యోగులు పలు రకాల సేవలు అందిస్తున్నారని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా అవకాశం కల్పించాలని, పథకాలన్నీ వర్తించేట్లు తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరారు. పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. డెత్ సిక్, అప్కాస్ ద్వారా రిటైర్మెంట్ చేసిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు. 12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలని మున్సిపల్ కార్మికులకు 1615 అమలు చేయాలని కోరారు. ఔట్ సోర్సింగ్ కార్మికులకు పిఎఫ్ ఈయస్ఐ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్, నారాయణ, పోతులప్ప, సంజీవ, ఏఐటీయూసీ నాయకులు ముభారక్ తిరుమల దేవా, వాసు, చలపతి నాయుడు, ఇంద్రాణి, సాంబశివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

# ఆసుపత్రుల దోపిడీలపై చర్యలు తీసుకోండి

## బివైస్ రాష్ట్ర అధ్యక్షులు పునీత్ వినతి

మదనపల్లి మే 24 ప్రభాతవార్త


ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

మదనపల్లిలోని ప్రవేట్ కార్పొరేట్, ప్రభుత్వ హాస్పిటల్లో జరుగుతున్న అన్యాయాలు అరాచకాలపై చర్యలు తీసుకోవాలని బివైస్ రాష్ట్ర అధ్యక్షులు పునీత్ కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మదనపల్లిలోని ప్రవేట్ కార్పొరేట్ మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలను నిలువుగా దోపిడీ చేస్తున్నారని, ప్రజలకు సేవ చేయాల్సింది పోయి, క్యాష్ చేసుకుంటూ వైద్యాన్ని ఒక వ్యాపారంగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవేట్ ఆసుపత్రి వారు 24 అవర్స్ సర్వీస్ బోర్డులని పెట్టుకుని హాస్పిటల్ నిర్వహిస్తూ రాత్రి పది గంటల సమయం దాటిన వెళ్తే డాక్టర్ లేరంటూ వేరే హాస్పిటలకు రెఫర్ చేస్తున్నారు, మరి అలాంటి పరిస్థితిలో 24 అవర్స్ సర్వీస్ అని ఎందుకు హాస్పిటల్ నిర్వహించాలని ప్రశ్నించారు. ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స అందలేదని గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్తే, అక్కడ ఉన్న డ్యూటీ డాక్టర్ ఆ చికిత్సకు సంబంధించిన డాక్టర్లు లేరని, తిరుపతి కో బెంగళూరుకు వెళ్లాలని రిఫర్ చేస్తూ, చికిత్స అందించడం లేదని అలాగా సరైన సమయంలో వైద్యం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు గతంలో జరిగాయని, వీటి గురించి ఎన్నోసార్లు, ఎంతోమంది ఉన్నత అధికారులకు, మంత్రులకు ఫిర్యాదు చేసిన సంబంధిత వైద్య అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బహుజన్ యువసేన వివో ఎస్ తరఫున ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభిస్తామని పునీత్ అన్నారు. ఈ కార్యక్రమంలో బి వై ఎస్ నాయకులు హరికృష్ణ, శ్రీనివాసులు, శశి కుమార్, జిలాని భాష, వినయ్, మహేష్, కుమార్, ఉదయ్, షరీఫ్, శశి, దేవేష్, శాండీ, బాలు, సాదిక్, హరి, సోము, మురళి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు కార్యక్రమంపై ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డితో చర్చించిన ముత్తుముల



పీలేరు మే 24 ప్రభాతవార్త :

కలకడ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి భేటీ అయ్యారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కలకడ పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి కళ్యాణమండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. "జన సమీకరణ" కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రకాశం జిల్లా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డితో కలిసి 27, 28, 29 తేదీలలో జరగనున్న మహానాడు జన సమీకరణ కార్యక్రమంపై చర్చించారు. తొలి రోజు మే 27న తెలుగుదేశం పార్టీ ప్రతినిధుల సభ విధివిధానాలు, సిద్ధాంతాలు కార్యాచరణ పై చర్చలు జరగనున్నాయని, రెండవ రోజు మే 28న అభివృద్ధి సంక్షేమాలపై రూపొందించిన ముసాయిదా తీర్మానాలు జరగ నున్నాయని, ఇక మూడవ రోజు 29న కనివిని ఎరుగని రీతిలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని దానికి జన సమీకరణ పై లోతుగా చర్చలు జరిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా చేపట్టిన మహోత్తరమైన మహానాడు కార్యక్రమంతో తెలుగుదేశం పార్టీ మరో మైలురాయి దాటనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తహసిల్దార్‌ను సత్కరించిన కుప్పాల

సిద్ధవటం మే 24 ప్రభాతవార్త



మండల తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఆకుల తిరుమల బాబును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఘనంగా సత్కరించారు. మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య నూతన మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబును శాలువతో సత్కరించి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ తిరుమల బాబు మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని భూ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేరే విధంగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో డీలర్ శ్రీనివాసులు, పెద్ద సుబ్బయ్య బాలకృష్ణ, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# 26న బీసీల ఆత్మీయ సమ్మేళనం

ప్రొద్దుటూరు మే 24 ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంస్థ అయిన ప్రొద్దుటూరు బీసీ సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 26న బీసీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు బీసీ సమాఖ్య సహాధ్యక్షుడు నందు శివ నారాయణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ బివి రాజు శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీపీ కళ్యాణ మండపంలో సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమ్మేళనానికి సంబంధించిన ఆహ్వాన పత్రాలను విడుదల చేశారు. బీసీల సంక్షేమానికి, అభివృద్ధి కోసం బీసీ సమాఖ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ సమ్మేళనానికి ముఖ్య అతిధులుగా రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీ ఆర్.రమేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యలగాల నూకానమ్మ తదితరులు పాల్గొంటారని బీసీలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరి జనరల్ బీవీ రాజు, జిల్లా అధ్యక్షుడు జింకా జయప్రకాష్, జాయింట్ సెక్రటరీ రమేష్, రామసుబ్బయ్య యాదవ్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మర్రి చెట్టు లక్ష్మీనరసింహస్వామికి పూజలు

లక్కిరెడ్డిపల్లి మే 17 ; ప్రభాతవార్త

రాయచోటి వేంపల్లి రోడ్డు మరి కుర్నూతల క్రాస్ వద్ద వెలసి ఉన్న మర్రిచెట్టు లక్ష్మీనరసింహస్వామి శనివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు నారాయణస్వామి ఆధ్వర్యంలో మూలవిరాట్ కు పంచామృతాభిషేకం లు నిర్వహించి అనంతరం మూలవిరాట్ ను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు వచ్చిన భక్తులకు దర్శనాన్ని కల్పించారు అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో వీరయ్య నరసింహరాజు మర్ల రవీంద్రారెడ్డి చంద్ర భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్మాదినీ ఉరి తీయాలి

ఎడ్యుకేషన్ మే 24 ప్రభాతవార్త :



మూడేళ్ల చిన్నారిపై లైంగికంగా దాడికి పాల్పడిన ఉన్మాది మోరగుడికి చెందిన రహమతుల్లాని ఉరి తీసి చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, అఖిలభారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ డిమాండ్ చేశారు. అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై, మొరగుడికి చెందిన రహమతుల్లా అనే మానవ మృగం అత్యాచారం చేయడం సిగ్గుచేటని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం చట్టాలు ఏర్పాటు చేస్తున్నా కూడా ఇలాంటి మానవ మృగాలు రెచ్చిపోతుంటే ఆడపిల్లలు బయటికి రావాలంటే భయాందోళనకు గురికావాల్సి వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ కూడా బాలిక ఘటనపై సమగ్రమైన విచారణ జరిపి బాదుడిపై కఠినంగా ఉరి తీసేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. వెంటనే బాలికపై అత్యాచారం చేసిన ఉన్మాది రహమతుల్లా ని వెంటనే ఉరి తీసి, ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి, అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్, హరిత పాల్గొన్నారు.

# మహాభారతం నిర్వహణకు 11,000 విరాళం

చిన్నమండెం మే 24 ప్రభాతవార్త:



మండలంలోని మల్లూరు గ్రామంలో కొత్తపల్లె మల్లూరమ్మ గుడి వద్ద జరుగుతున్న మహాభారతం కార్యక్రమానికి రాహుల్ రెడ్డి రూ.11,000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన సేవాభావాన్ని ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడంలో భాగంగా రాహుల్‌రెడ్డి అందించిన ఈ ఆర్థిక సహాయానికి గ్రామస్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు. మల్లూరమ్మ ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని రాహుల్ రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చిన్నమండెం, మే 24 ప్రబాత వార్త :



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేయడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో అర్హులకు నూతన పెన్షన్లు, ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పరిష్కరించడం జరిగింది.

# పార్టీ అభిమానులను పరామర్శించిన నల్లారి


కార్యకర్తలను పరామర్శిస్తున్న పీలేరు ఎమ్మెల్యే నల్లారి

పీలేరు, మే 24 ప్రభాతవార్త:

పీలేరుకు చెందిన తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కలిసి వారిని పరామర్శించారు. శనివారం ఎమ్మెల్యే పీలేరు చేరుకుని కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొంది పీలేరులోని తమ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న అమర్నాథ రెడ్డిని ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే మరో సీనియర్ కార్యకర్త అమర్నాథ్ రెడ్డి ఆరోగ్యం గురించి కూడా అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ అధ్యక్షులు, ఉపాధ్యాయుడు పోతంశెట్టి రమేష్ కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో సీఎంసిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారని తెలిసి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అతని ఇంటికి చేరుకుని ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై అవగాహనా ర్యాలి


ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయ సిబ్బంది

లక్కిరెడ్డిపల్లి: మే 24 ప్రభాత వార్త

మండల పరిధిలోని మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లెలో శనివారం ప్రకృతి వ్యవసాయ యాక్షన్ ప్లాన్ 2025 లో బాగంగా గ్రామం లోని పెద్దలు మరియు రైతులతో కలసి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృత ప్రచారం చేస్తూ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. డప్పు వాయిస్తూ ప్రకృతి వ్యవసాయం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి మద్దిరేవుల గ్రామ సర్పంచ్ చంద్రమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు సాధించవచ్చు. అలాగే అధిక ఆదాయాన్ని పొందవచ్చు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన నేల సారవంతం అవుతుంది. మంచి ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పండించవచ్చు అలాంటి ఉత్పత్తులు తినడం వలన మన ఆరోగ్యము కూడా బాగుంటుంది. అలాగే ప్రతి ఒక్కరు పెరటి తోటలు వేసుకోవాలి తెలియచేసారు. మార్కెటింగ్ ఎమ్.టి. రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ పిఏండిఎస్ విధానాన్ని వివరిస్తూ భూమి మీద పంటల వైవిధ్యత ఎంత ఎక్కువ ఉంటే భూమి లోపల జీవ వైవిధ్యత అంత అధికంగా ఉంటుంది తద్వారా మొక్కలకు కావలసిన సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా అంది అధిక దిగుబడులు పొందవచ్చు. ప్రస్తుత ఖరీఫ్ కాలంలో రైతులు ప్రక్రుతి వ్యవసాయం చేయడానికి కావలసినవి సిద్ధం చేసుకోవాలి అని చెప్పారు. ఈ సందర్భంగా గతంలో లీడ్ ఫార్మర్ శ్రీధర్ వేసిన పి ఏం డి ఎస్ పొలాన్ని సందర్శించారు. ఇందులో మద్దిరేవుల సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, వి హెచ్ ఏ లావణ్య, మార్కెటింగ్ ఎం.టి. రవి కుమార్ గౌడ్, యూనిట్ ఇన్చార్జి టి. నాగ మణి, విఓఓబిలు, లీడ్ ఫార్మర్‌లు ఐసీఆర్ఐలు టి. శిరీష, జె.రామాంజులమ్మ, ఎస్. లక్ష్మికల, జి. దేవి, జి. శిరీష మరియు రైతులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల నుంచే రేషన్ పంపిణీ

తొండూరు, మే 24 (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ ఒకటో తేదీ నుంచి తిరిగి గతంలో మాదిరిగానే రేషన్ డీలర్లు నిత్యావసర సరుకులు పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తహసీల్దార్ బి. రామచంద్రుడు తెలిపారు. శనివారం సాయంత్రం తొండూరు మండలానికి సంబంధించిన రేషన్ డీలర్లను పిలిచి తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో అయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు దుకాణాలు తెరిచి ఉంచాలని తెలిపారు. వృద్ధులకు ఇంటి వద్దకే పంపిస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు, రేషన్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ

ముద్దనూరు, మే 24, ప్రభాతవార్త:



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీనీ పునఃప్రారంభించాలానీ శనివారం స్థానిక పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయావరణలో రేషన్ డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఎమ్మార్వో వరద కిషోర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ కార్యాలయ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# మే 26న హుండీ లెక్కింపు

సిద్ధవటం మే 24 ప్రభాతవార్త:

సిద్ధవట్ట మండలం వంతాటి పల్లె గ్రామం లంక మల్ల అడవుల్లో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి హుండీ లెక్కింపు మే 26 సోమవారం ఉదయం 11 గంటలకు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో తెరిచి లెక్కించుటకు నిర్ణయించడమైనది. భక్తులు హుండీ లెక్కింపు నందు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అగుదురని ఈవో శ్రీధర్ తెలిపారు.

# టీటీడీ స్టాండింగ్ కౌన్సిల్‌గా జిఎస్ మూర్తి నియామకం

ఒంటిమిట్ట మే 24( ప్రభాతవార్త)



తిరుమల తిరుపతి దేవస్థానం స్టాండింగ్ కౌన్సిల్‌గా సీనియర్ న్యాయవాది, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జిఎస్ మూర్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. ఈ నేపథ్యంలో శనివారం జూనియర్ సివిల్ జెడ్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్‌గాద. ఆది నారాయణరావు హర్షం వ్యక్తం చేస్తూ శాలువా, పూలమాలతో ఆయన్ను సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన పార్టీకి చేసిన కృషి వల్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీలో స్థానం కల్పించడం సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో ఎన్నో పదవులు అలంకరించాలని కోరాడు. టిటిడి స్టాండింగ్ కౌన్సిల్ పదవి రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి, ఐటీ మంత్రికి, జిల్లా అధ్యక్షుడు టిడిపి పోలిట్ సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే మాధవిరెడ్డికి జిఎస్ మూర్తి ధన్యవాదాలు తెలియజేశాడు.

# చౌక దుకాణాల్లో రేషన్ పంపిణీ

సిద్ధవటం మే 24, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో మండల రేషన్ షాప్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు మాట్లాడుతూ జూన్ 1 తేదీ నుండి ప్రతి రేషన్ షాపులో ఉదయం 8 గం, నుండి మ, 12 గం. వరకు సా 4 గం. నుండి, రా, 8 గం. వరకు రేషన్ పంపిణీ కార్యక్రమం చేయాలని చౌక దుకాణంలో రేషన్ డీలర్ మాత్రమే రేషన్ పంపిణీ చేయాలని ఇతర వ్యక్తులు పంపిణీ చేయకూడదని రేషన్ దుకాణాల నేమ్ బోర్డు ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రేషన్ డీలర్లు మాట్లాడుతూ ఐసిడిఎస్ సంబంధించి రేషన్ బియ్యం పంపిణీ కమిషన్లు అందడం లేదని డీలర్లు తెలియజేశారు. సమస్య పరిష్కారానికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ సౌజన్య, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మండల విలేజ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులు అకస్మిక తనిఖీ

సిద్ధవటం మే 24, ప్రభాతవార్త :



మండలంలోని కడపాయపల్లె, టక్కోలు గ్రామాలలో ఉపాధి హామీ, కూలీలు పనులు చేపడుతున్న, నీటి గుంతలు, రైతుల గుంతల పనులు ఉపాధి హామీ పీడీ ఆదిశేషారెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా పిడి ఆదిశేషారెడ్డి మాట్లాడుతూ, టక్కోలు ఎద చెరువులో కూలీలు చేపడుతున్న నీటి గుంతలు పనులు రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందని వాతావరణం లో పెను మార్పులు వల్ల సంభవించే వర్షాల కారణంగా నీటి గుంతలో నీరు నిల్వ వల్ల రైతుల బోర్లకు నీటి శాతం పెరుగుతుందని వన్యప్రాణులకు త్రాగునీరు పుష్కలంగా ఉంటాయని తెలిపారు ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించిన ప్రదేశాలలో నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేస్తే రోజువారి కూలీ రెట్టింపుగా పడుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో నరసింహులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

# చిన్నారి అత్యాచార ఘటన బాధాకరం

ప్రొద్దుటూరు మే 24 ప్రభాతవార్త



మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య చేసిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎస్ ఇర్ఫాన్ భాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ చిన్నారి ఆడుకునే సమయంలో నిందితుడు చిన్నారిని తీసుకెళ్లి అత్యాచారం చూసి హత్య చేయడం జీర్ణించుకోలేని చర్య అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టాలు తెచ్చి శిక్షలు పట్టిన తరం చేయాలన్నారు.

# నాగసుబ్బారెడ్డినీ పరామర్శించిన ఎంపీపీ

లక్కిరెడ్డిపల్లి: మే 24 ప్రభాత వార్త

మండలంలోని మద్దిరేవుల గ్రామం, మార్లవాండ్లపల్లెకు చెందిన వైఎస్ఆర్సిపి నేత కశిరెడ్డి నాగసుబ్బారెడ్డి పై శుక్రవారం రాత్రి జరిగిన దాడి విషయం తెలుసుకున్న లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి నాగసుబ్బారెడ్డిని పరామర్శించి , దాడి జరిగిన విషయంపై స్థానికులతో కలిసి ఆరా తీశారు. ఈ విషయమై వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి,, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. దాడి లో తీవ్ర గాయాలు పాలైన నాగసుబ్బారెడ్డిని రాయచోటి ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా తలకు పన్నెండు కుట్లు పడ్డాయని, చేతి వేలికి కూడా తీవ్ర గాయం అయ్యినట్టు తెలిపారు. నాగసుబ్బారెడ్డి కి సంధించిన భూమిని అదే గ్రామానికి చెందిన వారు ఆక్రమించుకోవడం చేస్తుండగా అడ్డుకున్న నాగసుబ్బారెడ్డి పై దాడి చేసినట్లు ఎంపీపీ కి వివరించారు. ఈ విషయమై స్థానిక తహసిల్దార్‌తో పాటు ఎస్ఐకి ఫోన్ ద్వారా సమాచారం అందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు లక్కిరెడ్డిపల్లె పోలిస్టేషన్ లో పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చల్లా రాజన్న ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు, మే 24 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో గత మూడేళ్లుగా టిడిపి బీసీ నాయకులు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రొద్దుటూరు వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. నిరంతరాయంగా ప్రతి శనివారం మరియు ప్రతి పౌర్ణమి రోజున పేదలకు అన్నదాన చేస్తున్న చల్లా రాజగోపాల్ అభినందనీయుడని పాల్గొన్న ప్రతి ఒక్కరూ కొనియాడారు. అన్నదాత గానే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు చదువుకునేందుకు ఆర్థిక చేయూతనిస్తూ విద్యా దాత గా చల్లా రాజగోపాల్ నిలిచారన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన వారు కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ సీతంపల్లి రమణ నల్లం రవిశంకర్ బంగి శివ యేసునాథరెడ్డి బోడెం ప్రసాద్ నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు జయచంద్ర యాదవ్ చింతల రాఘవేంద్ర యాదవ్ పూల బాషా తదితరులు పాల్గొన్నారు.




# నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ప్రొద్దుటూరు మే 24 ప్రభాతవార్త



మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ డిమాండ్ చేశారు. పసిపిల్లని కూడా చూడకుండా అత్యాచారాలకు పాల్పడుతున్నారంటే కారణం వాటిని నియంత్రించాల్సిన బాధ్యత ఎవరి మీద ఉందన్నారు. ప్రజల్ని సమస్యలకు వదిలేసి తమ పబ్బాలు గడుపుకుంటున్న రాజకీయ నాయకులు కనీసం మహిళల అత్యాచారాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి ఇలాంటి సంఘటనలు జరగకుండా నాయకులు ప్రభుత్వ యంత్రాంగం స్పందించాలి నేరస్తుని కఠినంగా శిక్షించాలని చైతన్య మహిళా సంఘం సభ్యులు చంద్ర, లక్ష్మీదేవి, విజయ డిమాండ్ చేశారు.

# సహజ సిద్ధ పద్ధతులు అనుసరిస్తే అధిక దిగుబడులు

ముద్దనూరు, మే24, ప్రభాతవార్త:

మండలంలోని రాజగురువాయ పల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పి ఎం డి ఎస్ పద్ధతిలో 32 రకాల విత్తనాలు సాగు చేసిన క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారి శనివారం పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రుతుపవనాల కంటే ముందుగా నేలలో చల్లి సాగు చేసినట్లు తెలిపారు. ఇలా సాగు చేయడం వలన వర్షం పడినప్పుడు మొలకెత్తి పొలానికి మేలు చేస్తాయని అలాగే భూమి సారవంతం అవుతుంది అని పేర్కొన్నారు. ప్రతి రైతు పకృతి వ్యవసాయ విధానాలను పాటించాలని, అలాగే సేంద్రియ వ్యవసాయం మరియు సహజ సిద్ద పద్ధతుల పైన మక్కువ పెంచుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామ సుధ, ట్రైనీ యన్ఎఫ్ఐ రెడ్డి మంజుల, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# తంబళ్లపల్లెను అన్ని రంగాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా




**తంబళ్లపల్లె(ములకలచెరువు ) మే 24 ప్రభాతవార్త :**
తంబళ్లపల్లె నియోజకవర్గం దశాబ్దాలుగా అన్ని రంగాలలో వెనుకబడిందని తంబళ్లపల్లె అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా జీవిత లక్ష్య మని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి హర్ష ధ్వానాల మధ్య ప్రకటించారు. శనివారం ములకలచెరువు కేజీఎన్ ఫంక్షన్ హాల్ లో మినీ మహానాడు వేలాదిమంది కార్యకర్తలతో అట్టహాసంగా ప్రారంభమైంది. తొలుత పార్టీ జెండా ఆవిష్కరణ గావించి అనంతరం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి తంబళ్లపల్లె నియోజకవర్గం లో మృతి చెందిన టిడిపి కుటుంబ సభ్యులకు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చాడని ప్రతి సమస్యను పరిష్కరించడానికి కూటమి నాయకుల సమన్వయంతో నా పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తంబళ్లపల్లె రైతాంగానికి హంద్రీ నీవా సాగునీరు అందించి తద్వారా వ్యవసాయానికి పెద్దపీట వేస్తామని పెద్దేరు ఆయకట్టు అభివృద్ధి, ముదివేడు రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు పరిహారం చెల్లింపు, చెరువుల మరమ్మత్తు లతో ప్రతి ఎకరం సాగయి హార్టికల్చర్, వ్యాపార పంటలకు ప్రాధాన్యతనిస్తామన్నారు. రైతులు పండించిన పంటలకు గిటుబాటు ధరలు కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, నిరుద్యోగులకు ఉపాధి కోసం పారిశ్రామిక వాడలు, డ్వాక్రా మహిళలకు మైక్రో మధ్యతరగతి, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు, యువతకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు కల్పన, బాలికల విద్యకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పేదకు పక్కా ఇల్లు నిర్మాణం, పర్యాటక కేంద్రాలైన హార్స్లీ హిల్స్, తంబళ్లపల్లె మల్లయ్య కొండ, చెన్నకేశవ స్వామి ఆలయం, తెట్టు ఆలయం,పెద్దేరు ప్రాజెక్టుల అభివృద్ధితో పాటు పర్యాటక రంగాన్ని విస్తృతం చేస్తామన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి కార్యకర్త నా వెంట ఉండి నడిపిస్తున్నారని వారే నాకు కొండంత అండగా నిలబడ్డారని వారే నా బలం, బలహీనత వారికోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నట్లు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అనంతరం తంబళ్లపల్లె నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల చిత్రపటాన్ని జయచంద్రారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గిరిధర్ రెడ్డి, రాష్ట్ర సివిల్ సర్వీసెస్ మెంబర్ పర్వీన్ తాజ్, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, అబ్జర్వర్ గురువారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, కురబలకోట మండల పార్టీ అధ్యక్షుడు వైజి సురేంద్ర,బి కొత్తకోట లోకనాథ్ రెడ్డి, తంబళ్లపల్లె మండల కన్వీనర్ రెడ్డప్ప రెడ్డి, సిద్ధమ్మ, బేరి శ్రీనివాసులు, బిఎంఆర్, తరుగు శివారెడ్డి,పురుషోత్తం, వీరాంజనేయులు, ఆదిరెడ్డి, జగదీష్, సోమశేఖర్, ఆనంద్, లక్ష్మీనారాయణ నాయుడు, కృష్ణమూర్తి నాయుడు, నరసింహులు, సుధాకర్ రెడ్డి, కాలా నారాయణ, పెద్ద వీరభద్ర, అల్లావుద్దీన్ , సుధాకర్,నియోజకవర్గం లోని ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్య జీవితంలో యోగ భాగం కావాలి



**ప్రొద్దుటూరు అర్బన్, మే 24, ప్రభాతవార్త :**
యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని యోగా గురువు తిరుపతయ్య తెలిపారు. 2025 మే 21 నుండి జూన్ 20 వరకు నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల లో ధ్యానం, ప్రాణాయామం మరియు మైండ్ఫుల్నెస్ వర్క్షాప్‌ను నిర్వహించారు. శ్రీ వివేకానంద యోగా ఇన్‌స్టిట్యూట్ మరియు శ్రీ వివేకానంద యోగా హోలిస్టిక్ హెల్త్ సొసైటీ, ప్రొద్దుటూరు నుండి వచ్చిన యోగా గురువు బి. తిరుపతయ్య విద్యార్థులకు యోగా, ప్రాణాయామం మరియు ధ్యానం మనస్సు ఆరోగ్యం మరియు అంతర్గత సమతుల్యతను మెరుగుపరచడంలో ఎంత ముఖ్యమైనవో వివరించారు. యోగా శారీరక స్థైర్యం మరియు వాడుదల మెరుగుపరచడమే కాక, ఒత్తిడి తగ్గించడం, ఏకాగ్రత పెంపొందించడం మరియు భావోద్వేగ సమతుల్యతను సాధించడంలో కూడా సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు సానుకూలమైన దృక్పథం కలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ఇందిర, కళాశాల అధ్యాపకులు వాణి, శ్రీవాణి, మేఘన పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న నల్లారి

### ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కు ఘన స్వాగతం పలికిన ఆలయ ధర్మకర్త గోపాల్ రెడ్డి

**పీలేరు మే 24 ప్రభాతవార్త :**
మండలంలోని వగళ్ల గ్రామం నార మాకుల మిట్టలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి వారిని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త వగళ్ల గ్రామం ఎక్స్ సర్పంచ్ ఎస్ గోపాల్ రెడ్డి (వగళ్ల చిన్న) పిలుపుమేరకు ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి రాకతో ఆలయ అర్చకులు ఘనంగా పూర్ణకుంభంతో సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. శనివారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగే హోమము, అభిషేకము మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్దసంఖ్యలో భక్తాదులు నల్లారి అభిమానులు పాల్గొని మొక్కలు తీర్చుకొన్నారు.


హోమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లారి

# ఆగని సహజ వనరుల దోపిడీ


లారీలు, టిప్పర్లలో ఇసుకను తరలిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్ నాయుడు

**( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**
రాజంపేట బిజెపి కార్యాలయంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా సహజ వనరుల దోపిడీలో ఎలాంటి మార్పు లేదని విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఇసుక, మట్టి అందుబాటులో ఉండేది కాదన్నారు. అందుబాటులో ఉన్నా కూడా అధిక ధరకు అమ్మేవారన్నారు. కానీ కూటమి ప్రభుత్వము వచ్చిన తర్వాత ఇసుకను ఉచితం చేయడం ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. కాకపోతే రాజంపేట లోని బాలరాజు పల్లి ఏటి నుండి రాత్రులు, పగుళ్ల నిబంధనలకు విరుద్ధంగా పదుల సంఖ్యలో పెద్ద టిప్పర్లు బెంగళూరుకు యదేచ్ఛగా ఇసుక తరలిపోతున్న అధికారులు కళ్ళు మూసుకొని వ్యవహరిస్తున్నారన్నారు. అలాగే మట్టి కూడా దోచుకుపోతున్నారన్నారు. సహజ వనరులు ఇలా దోచుకుపోవడం వల్ల రాబోవు తరాలకు చాలా ఇబ్బంది కలుగుతుందన్నారు. ఇది గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, వీటన్నిటి పైన కూడా పర్యావరణ శాఖకు మరియు గ్రీన్ ట్రిబ్యునల్ కు త్వరలో బిజెపి బృందం ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదు చేయబోతున్నట్టు చెప్పారు. అలాగే మన ప్రాంతంలో ఎర్రచందనం దోపిడీ కూడా యదేచ్ఛగా జరుగుతున్నదని, దానికి నిదర్శనం ఈమధ్య ఒంటిమిట్ట దగ్గర దొరికిన ఎర్రచందనమే అన్నారు. ఎక్కడ ఎర్రచందనం దొరికినా ఒక పాత లారీలో కొన్ని ముద్దలు పెట్టి ఇవి అన్ని కోట్లు ఎన్ని కోట్లు అని విలువ చేసింది పట్టుకున్నామని చెప్పడమే తప్ప ఏ ఒక్కరి పైన బడా స్మగ్లర్ పైన చర్య తీసుకున్న పాపాన అటవీ శాఖ పోలేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఎర్రచందనం స్మగ్లర్ ఇష్టానుసారంగా ఎర్రచందనాన్ని తరలిస్తూనే ఉన్నారన్నారు. జిల్లా అధికారులందరికి కూడా బిజెపి చేసే విజ్ఞప్తి డిమాండ్ ఏమంటే ప్రకృతి వనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రజలతో పాటు మీ పైన అధికంగా ఉందని, కావున మీరు చూసి చూడనట్టు స్మగ్లర్ తో లాలూచిపడి వ్యవహరిస్తే భవిష్యత్తు తరాలకు మీరు అన్యాయం, ద్రోహం చేసిన వారుగా మిగులుతారన్నారు. కాబట్టి ఇప్పటికైనా బాలరాజు పల్లి ఏట్లో నుంచి రాత్రులు పగలు అధిక లోడ్లతో వెళ్తున్న లారీలను ఆపగలరని, ప్రకృతిని కాపాడగలరని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు వివి రమణ, బిజెపి రాష్ట్ర నాయకులు హిమగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల బంధువులను పరామర్శించిన రితేష్‌రెడ్డి

**బద్వేలు, మే 24 ( ప్రభాతవార్త) :**
గువ్వల చెరువు ఘాట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలను టీడీపీ సమన్వయకర్త రితేష్‌రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే కడప రిమ్స్‌కు టీడీపీ నాయకులు వెళ్లారు. మృతుల్లో చింతపుత్తాయపల్లెకు చెందిన శిరిష , శ్రీకాంత్‌రెడ్డి ఉన్న విషయం తెలియడంతో రితేష్‌రెడ్డి రిమ్స్‌కు వెళ్లి సంఘటనా తీరును అడిగి తెలుసుకున్నారు. బెంగుళూరునుంచి బద్వేలుకు వస్తుండగా ఈ ఘటన గువ్వల చెరువు ఘాట్ వద్ద జరిగిందని రితేష్‌రెడ్డికి మృతుల బంధువులు తెలిపారు. వీరితోపాటు బి.కోడూరు మండలం గంగిరెడ్డి పల్లెకు చెందిన సాయిహర్షిణి, రిషీలు కూడా మృతిచెందడంతో వారి బంధువులతో వారు మాట్లాడారు. ఇలాంటి ఘటనలు బాదాకరమని ఎంత ఓదార్చిన జరిగిన నష్టాన్ని పూడ్చలేమని వారికి ధైర్యం ఇవ్వడం తప్పఏమి చెప్పలేని పరిస్థితిలో ఉన్నామని రితేష్‌రెడ్డి వారి బందువులకు తెలిపారు. చికిత్స పొందుతున్న మరో ఇద్దరిని పరామర్శించారు. ఈ సంఘటనపై అధికారులతో రితేష్‌రెడ్డి చర్చించారు. వీరివెంట డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.




## మహానాడు విజయవంతం చెయాలని పిలుపు

**పోరుమామిళ్ల రూరల్, మే 24ప్రభాతవార్త:**
పోరుమామిళ్ల పట్టణంలోని చెరుకూరి కళ్యాణ మండపంలో శనివారం టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ సమన్వయకర్త రితీష్ రెడ్డి ,బిజెపి అభ్యర్థి బొజ్జా రోశన్న పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ఈనెల 27, 28, 29 తేదీలలో జరిగే మహానాడు ను బద్వేల్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేపట్టి బద్వేల్ నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉండాలని పిలుపునిచ్చారు.


బద్వేల్ సమన్వయకర్త రితీష్ రెడ్డి

## పండుగ వాతావరణం కనిపించాలి



**రామాపురం మే 25 ప్రభాతవార్త**
డీలర్లు ప్రజలకు అందుబాటులో రేషన్ షాపు వద్ద పండుగ వాతావరణం ఉండి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని తాసిల్దార్ రామానుజులు పేర్కొన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో శనివారం డీలర్ల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ షాపుల వద్ద పండగ వాతావరణం కనిపించాలన్నారు. రేషన్‌కార్డు దారులందరికి నిత్యవసర సరుకులు చేరవేయాలన్నారు. ఉదయం 8 నుండి 12 వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు డీలర్లు ప్రజలు అందుబాటులో ఉండాలన్నారు. వికలాంగులకు వృద్ధులకు ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. డీడీలు సకాలంలో చెల్లించాలన్నారు. నిత్యవసర సరుకుల పంపిణీపై ఎలాంటి ఫిర్యాదులువచ్చిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిటీ కృపావతి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమద్ ఖాన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి తిరుణాల



**వీరబల్లి మే 24, ప్రభాతవార్త:**
మండలంలోని సానేపాయ మర్రిచెట్టు దగ్గర వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి తిరుణాల శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ గ్రామ సర్పంచ్ రామా జయచంద్ర ఆహ్వానం వరకు ముఖ్య అతిథులుగా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి. అమర్నాథ్ రెడ్డి, మండల ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీరు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి. ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం సర్పంచ్ రామ జయచంద్ర ఏర్పాటుచేసిన అన్నదానం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు వెంకట్ రాజులో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ భాస్కర్,ఒదివీడు సర్పంచ్ శివరాం, అన్నమయ్య జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్రానాయక్ అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ నరేష్ స్వామి,వీరబల్లి మండల కార్యదర్శి బివి రమణ, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్ సురేంద్ర బాబు,వీరబల్లి మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు వెంకటరాజు, వీరబల్లి మండల యూత్ ప్రెసిడెంట్ షాహీర్ బాష,స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ చక్రధర్ నాయుడు, చిలకపాటి రామకృష్ణరెడ్డి,హరినాథ్ రెడ్డి, భాస్కర్, సుబ్బరామ,షాహీర్, గౌస్ పీర్, రాచన్న, ఈశ్వరయ్య,రామ్మోహన్ రెడ్డి, యూత్ లీడర్ శివారెడ్డి, సోషల్ మీడియా సాయిరామ్, వెంకటేష్, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పాలేటి గంగమ్మ



**మదనపల్లి మే 24 ప్రభాతవార్త**
మదనపల్లె మండలం చిప్పిలి గ్రామం నందు వెలసిన శ్రీ పాలేటి గంగమ్మ కోరిన కోర్కెలు తీర్చేకల్పవల్లిగా ప్రసిద్ధి చెందిందని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కొనియాడారు. శనివారం పాలేటి గంగమ్మ పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు కురవంక సర్పంచ్ చలపతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషాచలపతి నాయుడు, పొన్నుటిపాలెం మాజీ సర్పంచ్ మల్లిరెడ్డి, మునిశేఖర్, ఈశ్వర్ నాయక్, మహేష్, న్యాయవాది ఆనంద్ యాదవ్, ఆలయ ఛైర్మన్ విశ్వనాథ్ రెడ్డి, వెంకట్రమణారెడ్డి, చిన్న, ఖాజాపీర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో రాజ్యాంగం... విద్యార్థులు రక్షించుకోవాలి

**మదనపల్లె క్రైమ్, మే 24 ప్రభాతవార్త.**
కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను విద్యార్థులందరూ కలిసికట్టుగా వ్యతిరేకించి, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్సీ కే.ఎస్. లక్ష్మణ రావు పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లింలకు ఖురాన్, హిందువులకు భగవద్గీత, క్రిస్టియన్లకు బైబిల్ ఎంత పవిత్రమైనవో, భారతీయులకు తమ రాజ్యాంగం కూడా అంతే పవిత్రమైనదని అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలు రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ తగ్గించడం ద్వారా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని మార్చాలనే వారి కుట్రలను తిప్పికొట్టారని అన్నారు. రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య విధానాలను ప్రస్తుత ప్రభుత్వం నాశనం చేస్తోందని విమర్శించారు. సమాఖ్య విధానాన్ని దెబ్బతీసే విధంగా గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలకు భిన్నంగా వ్యవహరించడం కేంద్ర ప్రభుత్వ జోక్యమేనని ఆయన దుయ్యబట్టారు. శాసనసభలు రూపొందించిన చట్టాలను గవర్నర్లు, రాష్ట్రపతి ఆలస్యం చేయడం ఫెడరలిజంపై దాడి అని, దీనిని కాపాడాలన్న సుప్రీంకోర్టు తీర్పు కేంద్రానికి చెంపపెట్టు అని అభివర్ణించారు. విద్యలో కాషాయీకరణ, లౌకికత్వానికి తూట్లు పొడవడం, భగత్ సింగ్ చరిత్రను తొలగించి సావర్కర్ చరిత్రను పెట్టడం వంటివి బీజేపీ ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు ఉదాహరణలని పేర్కొన్నారు. రాష్ట్రంలోనూ కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలోనే కూటమి ప్రభుత్వ విశ్వరూపం ప్రజలకు తెలిసిందన్నారు. రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం "తల్లి పాలు తాగి రొమ్ములో గుద్దినట్టు" నాశనం చేస్తుందని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగ మౌలిక లక్షణాలను ప్రజలందరూ గ్రహించి, వాటిని కాపాడుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కే. ప్రసన్నకుమార్, కార్యదర్శి ఏ. అశోక్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్ఎఫ్ఐ నాయకత్వానికి పది రోజులపాటు అన్నమయ్య జిల్లాలో జరుగుతున్న ఈ శిక్షణా తరగతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్. నరసింహ, డి. రమణ తదితరులు పాల్గొన్నారు.




## ఆస్తి హక్కుకై డిక్లరేషన్ కోరినట్లయితే సేల్ డీడ్‌ను రద్దు చేయనవసరము లేదు

(సుప్రీం కోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, మే 24 ప్రభాతవార్త :**
స్పెసిఫిక్ రిలీఫ్ యాక్ట్-1963 సంవత్సరం సెక్షన్-31 ప్రకారం ఎవరైనా ఏదైనా ఆస్తిపై తన హక్కును డిక్లరేషన్ రూపంలో కోరితే అదే ఆస్తి పై వేరే వ్యక్తి చేసిన సేల్ డీడ్‌ను రద్దు చేయాల్సిన అవసరం లేదని సుప్రీం కోర్టు ధర్మాసనం తేల్చి చెబుతూ ఈ తీర్పును ప్రకటించింది. స్పెసిఫిక్ రిలీఫ్ యాక్ట్ సెక్షన్-31 ప్రకారం సేల్ డీడ్‌ను రద్దు చేయకుండా సెక్షన్-34 ప్రకారం హక్కును పొందవచ్చని ధర్మాసనం విశదపరిచింది. హక్కును ప్రకటించుకోవడం అంటే అమ్మకపు ఒప్పందాన్ని రద్దు చేయడం అనేదిగా భావింపవచ్చని తెలిపింది. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును తిరస్కరిస్తూ ట్రయల్ కోర్టు తీర్పును సుప్రీం కోర్టు ధర్మాసనం సమర్థిస్తూ తే.23.4.2025 దీన ఈ కీలక తీర్పును వెలువరించింది. (హుస్సేన్ అహమ్మద్ చౌదరి మరియు ఇతరులు ఎదిరి హబీబుర్ రెహమాన్ (పోతి) వారసులు మరియు ఇతరులు, సివిల్ అప్పీల్ నెం.5470/2025 అరైజింగ్ ఫ్రం ఎస్ఎల్పి (సి) నెం.3056 ఆఫ్ 2016)

## హైవే రోడ్డు కొలతల్లో మార్పులు వద్దు


డిప్యూటీ తాసిల్దార్ రెడ్డెన్న కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

**లక్కిరెడ్డిపల్లి : మే 24 ప్రభాత వార్త**
మండల కేంద్రంలోని మూడవ వార్డు నాలుగో వార్డు నందలి జాతీయ రహదారికి ఇల్లు కోల్పోతున్న కుటుంబాలు కొత్త కొలతలు లేకుండా పాత కొలతల ప్రకారం జాతీయ రహదారి విస్తరణ చేపట్టాలని శనివారం డిప్యూటీ తాసిల్దార్ రెడ్డెన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాదితులు మాట్లాడుతూ చాగలమర్రి నుంచి రాయచోటి వరకు జాతీయ రహదారి వేస్తున్నారని మండల తహసీల్దార్ తెలియజేసిన తర్వాత సర్వేయర్లు వచ్చి బ్రిటిష్ మ్యాప్ ప్రకారం రోడ్లు సర్వే చేసి కొలతలు వేశారు. అనంతరం ఏ ఇంటికి ఎన్ని మీటర్లు కోల్పోతామో ఆ ఇంటికి నోటీసులు ఇచ్చి వాటికి నష్ట పరిహారం చెల్లించారు. దానికి మేము సంతృప్తిగా ఉన్నామన్నారు. అయితే ఈమధ్య రెండు మూడు రోజుల ముందు జాతీయ రహదారి వారు వచ్చి ముందు కోల్పోతున్న దాని కంటే ఎక్కువగా మార్కింగ్ వేశారు. మాకు ముందు కోల్పోయిన కొలతలకే డబ్బులు చెల్లించారని, ఇప్పుడు ఎక్కువగా కోల్పోతున్నట్లు జాతీయ రహదారి వారు మార్కింగ్ వేశారు. దానికి ఎవరు డబ్బులు చెల్లిస్తారన్నారు. వెంటనే మా ఫిర్యాదుకు స్పందించి, మాకు తగిన న్యాయం చేయాలని డిప్యూటీ తాసిల్దార్ డిటి రెడ్డన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారికి ఇంటిని కోల్పోతున్న బాధితులు పాల్గొన్నారు.

## విఎన్‌పల్లెలో తిరంగా ర్యాలీ విజయవంతం

**వీరపునాయునిపల్లె,మే24,ప్రభాత వార్త:**
సాయుధ బలగాలకు మద్దతుగా జాతీయ భద్రతకు ప్రజలు వీరపునాయునిపల్లిలో నిర్వహించిన తిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ శత్రుదేశం అయిన పాకిస్తాన్లోని శత్రు స్థావరాలపై ప్రపంచం నేవ్వెర పోయే విధంగా దాడి చేయడం మట్టి పెట్టడం జరిగిన విషయం అందరికి తెలిసిందే.యావత్ ప్రపంచానికి భారతదేశం యొక్కశక్తి సామర్థ్యాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత సాయుధ బలగాలకు మేము అండగా ఉంటామని దేశం మొత్తం ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు అని సందర్భంగా తెలియజేశారు జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ భరత సాయుధ బలగాలు భారతదేశ రక్షణ వ్యవస్థ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పామని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన మురళి నాయక్ ఈ యుద్ధం లో అమరులు అయ్యారని వారి ఆత్మకు శాంతించాలని వారి కుటుంబానికి దేశ ప్రజలందరూ అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగినేని తులసి నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి పాలెం సురేష్ కుమార్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు మురళీమోహన్ రెడ్డి, నరేష్ నాయుడు మరియు ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, గాలి హరి ప్రసాద్ అదేవిధంగా జిల్లా యువ మోర్చాఅధ్యక్షుడు బొమ్మన విజయ్ బత్తల పవన్ కుమార్ మొయిల్లా ఈశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు ఎం.వి.ఆర్ నాయుడు అదేవిధంగా విఎన్‌పల్లె మండల ప్రజలు పాల్గొన్నారు.



భద్రతా బలగాలకు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## యోగాంధ్ర యోగా మీద అవగాహన సదస్సు

**రామసముద్రం మే 24 ప్రభాతవార్త**
స్తానిక ఎంపిడిఓ కార్యాలయంలో యోగ్నా ద్రకార్యక్రమం పై శనివారం మండల స్థాయి అధికారులతో ప్రత్యేక అధికారి నాగరాజ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు పై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్క ప్రభుత్వ కార్యాలయసిబ్బంది యోగాంధ్ర యోగా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నా ప్రత్యేక పాలనా దికారి నాగరాజు, డిప్యూటీ ఎంపిడిఓ గపూర్, ఎస్సై రవికుమార్,సీనియర్ అసిస్టెంట్ రెడ్డెప్ప,డాక్టర్ లీల ఏ పీ ఎం సాంబశివ,ఏ పీ ఓ మాధవి, సి సి గంగాధర్ హౌసింగ్ ఏ ఈ రాజేశ్వరి, ఐ సీ డి ఎస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది.సచివాలయం సిబ్బంది, సంఘ మిత్ర సభ్యులు పాల్గొన్నారు.





